## క్లుప్తంగా

### సభను జయప్రదం చేయాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఈనెల 18 నుంచి జరిగే సీపీఎం ఆర్మూర్ ఏరియా ఐదవ మహాసభను విజయవంతం చేయాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నాయకులు కోతాడి ఎల్లయ్య, కొండ గంగాధర్, నవీద్, వెంకట్ నారాయణ, కుల్దీప్ శర్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు

### వివరాలు నమోదు చేయాలి



రెంజల్(బోధన్): స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆధార్‌కార్డులను గురువారం వరకు లోకోస్ యాప్‌లో నమోదు చేయడం పూర్తి చేయాలని ఏపీఎం చిన్నయ్య సూచించారు. ఐకేపీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని వీవోఏలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. దీంతోపాటు మహిళా శక్తి ఆక్టివిటీస్‌ను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు పాల్గొన్నారు.

### పోలింగ్ స్టేషన్ల పరిశీలన



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్, రాజరాజేశ్వరీ నగర్, ఉప్లూర్, చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ స్టేషన్‌లను మంగళవారం ఎంపీడీవో రాజశ్రీనివాస్ పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక వసతులు, స్టేషన్‌ల వారీగా ఓటర్ల సంఖ్య వివరాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎంలు ఉన్నారు.

### రామన్నపేట్ రోడ్డు పునరుద్ధరణ



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామానికి రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. గతంలో వేల్పూర్–రామన్నపేట్ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు భారీ వర్షాలకు తెగిపోయింది. దీంతో అప్పటినుంచి వేల్పూర్ రావడానికి రామన్నపేట్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోతె మీదుగా ప్రయాణించి వేల్పూర్‌కు మండల కార్యాలయాలకు వచ్చేవారు. అధికారులు ఇటీవల కల్వర్టు వద్ద పైపులు వేయించి, మొరం పోయించారు. దీంతో రామన్నపేట్ గ్రామస్తులు నేరుగా వేల్పూర్ రావడానికి మార్గం సుగమమైంది. హైలెవల్ వంతెన నిర్మించి వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పోస్టర్ల ఆవిష్కరణ



వేల్పూర్/నవీపేట: వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో మంగళవారం 'ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియాలో ఐఎఫ్‌టీయూ విలీన సభ' పోస్టర్లను ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు అరవింద్, బీడీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అరవింద్ మాట్లాడుతూ.. ఈనెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్న విలీన సభకు అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. నాయకులు ఇస్తారు రమేశ్, జ్యోతి, పద్మ, ప్రభావతి, యేసుమణి, మల్లవ్వ, స్వరూప, లక్ష్మి ఉన్నారు. అలాగే నవీపేటలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు దేవన్న, రాములు, సాయిలు, గంగాధర్, సావిత్రి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల హాజరుశాతం పెంచాలి

వేల్పూర్: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరుశాతం పెంచాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి పేర్కొన్నారు. మోతె గ్రామంలో మంగళవారం ఆమె మండల అంగన్‌వాడీ టీచర్లకు సర్వీసు నిబంధనలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలోనే పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారం భుజించేలా చూడాలన్నారు. రికార్డులన్నీ సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల వివరాలను సేకరించారు.

# ఏళ్లుగా.. నిరుపయోగంగా..

- గతంలోనే ఎస్సారెస్పీ కాలనీలో అధికారుల కోసం డ్యాంసైట్ ఆస్పత్రి ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- కొన్నాళ్లు పీహెచ్‌సీ నిర్వహణ
- ప్రస్తుతం వృథాగా మారిన భవనం
- పట్టించుకోని అధికారులు




డ్యాం సైట్ ఆస్పత్రి భవనం

బాల్కొండ: శ్రీరాంసాగర్‌ప్రాజెక్ట్ కాలనీలోని డ్యాం సైట్ ఆస్పత్రి భవనం గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంటుంది. ఈ భవనంలో సుమారు పదుల సంఖ్యలో గదులున్నాయి. స్వల్ప మరమ్మతులు చేపడితే వినియోగించే అవకాశం ఉంది. కానీ ఆ భవనం వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

**పీహెచ్‌సీ తరలించడంతో..**

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌ను కంటికి రెప్పలా కాపాడుట కోసం ప్రాజెక్ట్ అధికారులు స్థానికంగా ఉండాలని అప్పటి ప్రభుత్వం క్వార్టర్లను నిర్మించి ఎస్సారెస్పీ కాలనీ ఏర్పాటు చేసింది. కాలనీలో నివాసం ఉండే సిబ్బందికి ఇబ్బంది లేకుండ ఆస్పత్రి భవనం కూడ నిర్మించి, వైద్యసేవలు అందించారు. కాల క్రమేణా డ్యాం సైట్ ఆస్పత్రి కాస్తా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మారింది. కానీ గత పది సంవత్సరాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం నూతన భవనం నిర్మించింది. దీంతో డ్యాం సైటు ఆస్పత్రి భవనం ఖాళీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనంలో మార్చారు. అప్పటి నుంచి ఆస్పత్రి భవనం నిరుపయోగంగా ఉంది. ఈ భవనం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధికారుల పరిధిలోనే ఉంది.

**విద్యాలయాలకు ఉపయోగకరం**

ఈ భవనం ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అంటున్నారు. వసతులతో పాటు, గదులు కూడ అధికంగా ఉండటంతో పాఠశాల నిర్వహణకు సులభంగా ఉంటుంది. బాల్కొండలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. అలాంటి పాఠశాలను నిరుపయోగంగా ఉన్న ఈ భవనంలో నిర్వహించవచ్చు. అంతేకాకుండ స్థానిక తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో ప్రస్తుతం ఇంటర్ కూడ నిర్వహిస్తున్నారు. కానీ గదుల కొరత వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికైనా ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కానీ ఏ శాఖ అధికారులు, పాలకులు నిరుపయోగ భవనాలపై దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదించాం..**

డ్యాం ఆస్పత్రి భవనం ఖాళీగా ఉండటంపై ఉన్నతాధికారులకు నివేదించాం. ఏ శాఖ వారైన కావాలని అడిగితే ఉన్నతాధికారులకు నివేదించి అప్పగిస్తాం. గతంలో గురుకుల కళాశాల కోసం అడిగారు కానీ మళ్లీ ఎవరు సంప్రదించ లేదు.

– అక్తర్, ఏఈఈ, ఎస్సారెస్పీ

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



నందిపేటలో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు కోటపాటి నరసింహా నాయుడు



సాలూరలో పార్టీ సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

నందిపేట్(ఆర్మూర్): బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సభ్యత్వ నమోదు పరిశీలకులు కోటపాటి నరసింహానాయుడు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, పోలింగ్‌బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. కోటపాటి మాట్లాడుతూ.. మండలంలోని 44 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు 200 మందికి చొప్పున సభ్యులను చేర్పించాలని అన్నారు. మండలంలో 14వేల వరకు సభ్యత్వాన్ని నమోదు చేయాలన్నారు. నాయకులు సూదిసాయికుమార్, రాజు, నాగసురేష్, దమ్మాయి సాగర్, గడ్డం చిన్నారెడ్డి, సొదారి సాగర్, వెల్మల్ భూమేష్, మల్లేష్, సతీష్, మహేష్, శ్రీనివాస్, సుంకరి రాజు, మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

బోధన్: సాలూర మండలంలోని హున్స గ్రామంలో మంగళవారం బీజేపీ నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజల సభ్యత్వాలను నమోదు చేశారు. నాయకులు నరసింహారెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, అశోక్ గౌడ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి కళా ఉత్సవ్



పెర్కిట్‌లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంఈవో రాజ గంగారాం

పెర్కిట్(ఆర్మూర్): పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి కళాఉత్సవ్ కార్యక్రమం ఎంతో అలరించింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. పాటల పోటీల్లో కోమన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని మరోరిత ప్రథమ స్థానం, పెర్కిట్ మోడల్ కళాశాల విద్యార్థిని అపర్ణ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే నృత్య పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు సాయి శ్రుతి ప్రథమ, అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచారు. డ్రామాలో కృష్ణవేణి పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు, జానపదంలో కేజీబీవీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎంఈవో రాజ గంగారాం, రోటరి క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు రజనీష్ కిరాడ్ బహుమతులను అందజేశారు. విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనన్నుట్లు ఎంఈవో తెలిపారు.

**డొంకేశ్వర్ మండలంలో..**

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నృత్యాలు, కథలు, నాటక పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను మండల విద్యా శాఖాధికారి రామకృష్ణ అభినందించారు. మండల స్థాయిలో గెలిచిన వారు జిల్లా స్థాయిలో ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. హెచ్‌ఎం సురేశ్‌కుమార్, తెలుగు పండితులు టేకుర్ల సాయిలు, ఉపాధ్యాయులు న్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి





మగ్గిడిలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది.. బొప్పాపూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

పెర్కిట్(ఆర్మూర్): పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్ తెలిపారు. ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామంతోపాటు ఆలూర్ మండలంలో మంగళవారం ఆయన పశువులకు టీకాలు వేశారు. టీకాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. పశు వైద్యాధికారి సందీప్, సిబ్బంది రాజేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, నాగార్జున, శ్రీనివాస్, అశోక్, గోపాల మిత్రలు, వీడీసీ సభ్యులుపాల్గొన్నారు.

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మాజీ జెడ్పీటీసీ నరోజి గంగారాం, బాపూజీ లింగ, మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు. కోటగిరి మండలం వల్లభపూర్‌లో మండల పశువైద్యాధికారి సురేష్, వెటర్నరి అసిస్టెంట్ సుధీర్ గౌడ్, పశువులకు టీకాలు వేశారు. మంజుల, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలో పశువులకు మండల పశు వైద్యాధికారి రాజశేఖర్‌రావు టీకాలు వేశారు. సిబ్బంది చిత్ర సాయి, వీఏ స్వప్న, హెచ్‌ఏ సత్యం పాల్గొన్నారు.

**నేడు పలు మండలాల్లో..**

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో బుధవారం నుంచి పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను ఉచితంగా వేయనున్నట్లు పశు వైద్యధికారి గౌతంరాజుఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### అ'పూర్వ' సమ్మేళనం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001–02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం కమ్మర్‌పల్లిలోని పద్మశాలీ కళ్యాణ మండపంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఏళ్ల తర్వాత వారంతా మళ్లీ కలుసుకోవడంతో ఎంతో అప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



కమ్మర్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ 2001-02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

### మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

తెయూ(డిచ్‌పల్లి): గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు రిజిస్ట్రార్ యాదగిరిని కోరారు. ఈమేరకు ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈసందర్భంగా జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు తెయూ రిజిస్ట్రార్ యాదగిరి, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్, కో–ఆర్డినేటర్ సరాల సుధాకర్ నిశిత రాజు, సూర్యప్రకాశ్ కుమార్ ఉన్నారు.

### అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆర్మూర్‌టౌన్: బాల్కొండ మండలం బస్సాపూర్‌లో గోసంగిలపై దాడులు చేసిన అగ్రవర్ణాలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర గోసంగి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ఆర్మూర్‌లోని ఏసీపీ కార్యాలయానికి తరలివచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ.. ఘటనపై ఏసీపీ పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



### ఇసుక టిప్పర్ పట్టివేత

ఎడపల్లి: బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ వంశీకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. బోధన్‌కు చెందిన సయ్యద్ సుల్తాన్ అనే వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తుండగా పట్టుకొని, టిప్పర్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. అలాగే హున్సా గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్‌లను కూడా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించినట్టు తెలిపారు.

## ఆధ్యాత్మికం..

### రేణుకా మాత శక్తి పీఠం ఆలయంలో పూజలు

బోధన్ రూరల్ (బోధన్): మండలంలోని పెంటా ఖుర్దు గ్రామస్తులు మంగళవారం రేణుకామాత శక్తి పీఠం వద్దకు వెళ్లి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో దీక్షలు చేపట్టిన మాలధారులు అమ్మవారి సన్నిధానంలో విరమించారు. గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షిప్తం

### నందిపేటలో వైద్యశిబిరం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని రాజ నగర్, హనుమాన్‌గల్లి ప్రాంతాలలో మంగళవారం నందిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి ప్రవీణ్ సుమారు 150 మంది రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు అందించారు. అనంతరం గ్రామంలోని నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయించారు. సీహెచ్‌ఓ దేవన్న, పీహెచ్‌ఎన్ బాస్కర్, సూపర్‌వైజర్ సురేందర్, కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

### జడ్జికి కలశం అందజేత




నందిపేట్(ఆర్మూర్): నందిపేటకు చెందిన లాయర్ మచ్చర్ల విజయ్‌సామ్రాట్ మంగళవారం జిల్లా సెషన్స్ ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెకు శ్రీ శక్తి రూపిణి దుర్గామాత నవగ్రహ కలశాన్ని, భవానిమాత వెండి ప్రతిమను అందజేశారు. దుర్గాదేవి మాత కమిటీని న్యాయమూర్తి అభినందించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు గోసుల శ్రీనివాస్, సాయరెడ్డి, ఖుద్దూస్, శ్రీనివాస్, సురేష్ పటేల్, బాబునాయక్, సద్దాం, అహ్మద్‌ఖాన్, యోగేష్‌పటేల్, సాయినాథ్, నర్సయ్య పాల్గొన్నారు.

### నియామకపత్రం



బోధన్: ఇటీవల విడుదలైన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో సాలూర మండలం సాలంపాడ్ క్యాంప్ గ్రామానికి చెందిన కానుగుల జ్యోతి 168 ర్యాంక్ సాధించారు. మంగళవారం జిల్లాకేంద్రంలో ఆమె ఎస్జీటీగా నియమాక పత్రం అందుకున్నారు. ఆమె భర్త వేణు కూడా ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

### ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు

నవీపేట: మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో జీపీ స్పెషల్ ఆఫీసర్ ఛైర్మన్‌గా ఉంటాడని, జీపీ కార్యదర్శితో పాటు ఇద్దరు డ్వాక్రా గ్రూప్ మహిళలు, ముగ్గురు సామాజిక సేవా కార్యకర్తలు ఉంటారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఈ కమిటీ తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.

### బదిలీపై వెళ్లిన కానిస్టేబుళ్లకు సన్మానం



నవీపేట: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం బదిలీపై వెళ్లిన హెడ్‌కానిస్టేబుళ్లను సిబ్బంది సన్మానించారు. నవీపేట పీఎస్‌లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుళ్లు మల్లేష్ ముప్కాల్ పీఎస్‌కు, అశోక్ బోధన్ పీఎస్‌కు బదిలీపై వెళ్లారు.

## వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 – | మార్టిన్(తెలుగు)=9.00 3.30 10.10. జిగ్రా(తెలుగు)-12.10. వేట్టయన్(తెలుగు)-6.40 |
| స్క్రీన్-2 – | దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00 |
| స్క్రీన్-3 – | వేట్టయన్ (తెలుగు) - 9.40. 4.00. 10.20. మా నాన్న సూపర్ హీరో (తెలుగు) - 1.10. 7.30 |
| స్క్రీన్-4 – | విశ్వం (తెలుగు)- 9.30 12.45 4.00 7.15 10.30 |

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10 |
| స్క్రీన్-2 | మా నాన్న సూపర్ హీరో -10.30.4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30 |
| స్క్రీన్-3 | వేట్టయన్ - 10.30.4.20.10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10 |
| స్క్రీన్-2 | విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20 |
| స్క్రీన్-3 | వేట్టయన్(తెలుగు)-11.50.8.30.10.00 మార్టిన్(తెలుగు)-3.20 |
| స్క్రీన్-4 | మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20 |
| లలితామహల్ | దేవర పార్ట్-1(తెలుగు) |
| దేవి | మార్టిన్ (తెలుగు) |
| నటరాజ్ | విశ్వం (తెలుగు) |
| విజయ్ | దేవర పార్ట్-1(తెలుగు) |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 77,900 | వెండి (కిలో) | 93,800 |
| 22 క్యారెట్స్ | 71,872 | | |

– నిజామాబాద్ బిజినెస్

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సడ్ | 200 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |

### మొబైల్ ఫోన్ అప్పగింత

మోర్తాడ్: ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్‌కు చెందిన పసుల భరత్ తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఇటీవల ఏర్గట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్సై రాము మంగళవారం ఫిర్యాదుదారినికి ఫోన్ అప్పగించారు. పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.